మనసారా ప్రేమించిన
అమ్మాయిని కాదని
మరొకరిని
అతను
ఎందుకు పెళ్లాడాడు?

మనస్వి
కథ

# దటీజ్ లవ్

ఇంటర్వల్లో లైట్లు వెలిగినై.

సారధి కుషన్ చెయిర్‌లో అటూఇటూ కదిలాడు. జనం లేచి నెమ్మదిగా బైటికి వెళుతున్నారు. అతనికెందుకో బైటికి వెళ్ళా అని లేదు. చుట్టూ చూశాడోసారి. ఉలిక్కిపడ్డాడు.

పక్కసీట్లోనే కూర్చుని వుంది మాధవి తలొంచుకుని.

"మాధవీ!" అన్నాడు అప్రయత్నంగా.

మాధవి తలెత్తి చూసింది.

"మీరా?" అన్నది ఆశ్చర్యంగా.

సమాధానంగా అతను సన్నగా నవ్వేడు.

"ఆట మొదలైన అర్ధగంటకి వచ్చేను. చీకట్లో మిమ్మల్ని గుర్తించలేకపోయేను" అన్నాడు.

"సో, ఇప్పుడేమైందట?" అన్నదామె.

"పదండి! ఓసారి బైటికి వెళ్ళి ఓ కూల్ డ్రింక్ తాగొద్దాం! కంపెనీలేక సీటుకి అంటిపెట్టుకుపోయేను" అన్నాడు సారధి సీట్లోంచి లేచి.

ఇద్దరూ బైటికి నడిచేరు.

షాప్‌ముందు నిలబడి డ్రింక్స్ సిప్ చేస్తున్నారు.

"ఒక్కరే వచ్చారేం!" అడిగింది మాధవి.

సారధి మాట్లాడ్లేదు. ఖాళీసీసా టేబిల్ మీద పెట్టి డబ్బులు చెల్లించేడు. ఓ సిగరెట్టు ముట్టించి గట్టిగా రెండు దమ్ములాగి గాలిలోకి వదిలేడు.

"కొందరి మొహాన ఒంటరితనం రాసిపెట్టి ఉంటుందనుకుంటాను!" అన్నాడు.

"మీకు కాదు! ఆ రాత నాలాంటి



వాళ్ళకి'' అంది మాధవి.

''ఒకప్పుడు అలాగే అనుకునేవాణ్ణి మాధవీ! కాని, ఇప్పుడు మీరూ నేనూ ఒకటేనేమో అనిపిస్తోంది'' అంటూ ఆమె ముఖంలోకి చూసేడు సారథి. మాధవి డ్రింక్ తాగుతూ ఎటో చూస్తోంది. ఆమె ఫీలింగ్స్ ఏమిటో గమనించలేకపోయేడు. గమనించటానికి అవకాశం ఇవ్వకపోవడం

ఆమె ప్రత్యేకత అని అతను చాలా రోజుల కిందటే గ్రహించేడు.

''ఇంతకీ మీరు నా ప్రశ్నకి జవాబివ్వలేదు'' అన్నది మాధవి ఖాళీసీసా షాపుకుర్రాడికి అందిస్తూ.

''రజనిని వెంట తీసుకురాలేదనేగా మీ సందేహం?'' అని ప్రశ్నించేడు సారథి.

తలవూపింది మాధవి.

''మీకు తెలుసు మాకీ సినిమా ప్రోగ్రాం లేదని. ఇంటి దగ్గరే వుండి బోలెడు కబుర్లు చెప్పుకుంటూ గడిపేస్తామని. మా మధ్య ఎందుకుండాలన్న భావంతో ఏదో పని కల్పించుకుని మీరు వీధిని పడ్డారు. అవునా? నాకు తెలుసు, మీరు నిజం ఒప్పుకోరు'' అన్నాడు సారథి నిష్ఠూరంగా.

''నేనొప్పుకోకపోయినా మీరు గ్రహించారుగా! నా నోటితో ఒప్పించాలన్న పట్టుదల ఎందుకు మీకు? అయినా మీ వెర్రిగాని, ప్రేమికులు ఏకాంతం అనుభవించాలనుకున్నప్పుడు నేనెందుకండీ పానకంలో పుడకలాగా!'' అన్నది మాధవి నవ్వుతూ.

సారథి కాసేపు మౌనంగా ఊరుకున్నాడు.

''చాలాకాలంగా నా మనసుని పీడించే అనుమానం అదే మాధవీ! ఎటూ తేలడం లేదు!'' అన్నాడు.

''ఏమిటండీ అనుమానం?'' అడిగింది మాధవి.

''అసలు మా మధ్య ప్రేమంటూ ఉన్నదా అని!'' అన్నాడు సారథి సాలోచనగా.

''ఇన్నేళ్ళ తరువాత మీకా అనుమానం కలగడంలో అర్థం లేదు. నాతో అన్నారు గనక సరిపోయింది. ఇంకెవరు విన్నా నవ్వుతారు!'' అన్నది మాధవి.

''నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు— అన్నట్లు మనసులోని మహానలాన్ని బైటపెట్టకుండా వుండటం మనిషికి సాధ్యం కాదు మాధవీ! ఎప్పుడో ఒకప్పుడు బైటికి రావలసిందే!''

''మహానలం అంటున్నారు! నిజంగా మీరంతలా దహించుకుపోతున్నారా?''

''నమ్మకం కలగడం లేదా మీకు?''

''నమ్మాలనే వుంది. కాని మీరు పైకలా కనిపించరు! ఇన్నేళ్ళుగా మీరెప్పుడూ బాధపడినట్లు లేదు!''

''నిజమే! బాధపడి ప్రయోజనం లేదు గనక! ఇతరులు తొలగించేదీ కాదు. అందుకే లోలోపల దాచుకున్నాను. కాని సహనానికి కూడా ఒక హద్దుంటుంది మాధవీ!''

బెల్ మోగింది. బిలబిలమంటూ జనం కంగారుగా హాల్లోకి వెళ్ళిపోతున్నారు.

''రండి పోదాం!'' అన్నాడు సారథి.

''పోనిద్దు రూ దిక్కుమాలిన సినిమా! కొట్టుకోడాలూ, చంపుకోడాలూ! విధిలేక వచ్చేను'' అన్నది మాధవి.

''నాకూ అలాగే వుంది. ఇంటికి వెళ్ళిపోదాం వచ్చేస్తారా?'' అడిగేడు సారథి, ఆమె ముఖంలోకి చూస్తూ.

క్షణకాలం కళ్ళూకళ్ళూ కలుసుకున్నాయి. విశాలమైన రెప్పలు వాలుస్తూ, ''పదండి!'' అన్నది మాధవి.

సారథి వెళ్ళి స్కూటర్ స్టాండ్‌లోంచి బైటికి తెచ్చేడు. స్టార్ట్ చేశాడు.

''అభ్యంతరం లేకపోతే నా స్కూటర్ మీద రండి! కాదంటే ఆటో పిలుస్తాను!'' అన్నాడు.

''అక్కర్లేదు. స్కూటర్ మీదే వెడదాం!'' అంటూ ఎక్కి కూచుంది మాధవి. అతని భుజంమీద చెయ్యి వేసింది.

''మీకు స్కూటరెక్కడం ఇదే మొదటి సారి అనుకుంటాను?'' అన్నాడతను.

''అవును! నన్ను అడిగినవాళ్ళెవరూ లేరింతవరకూ! అందుకే భయంభయంగా వుంది'' అన్నది మాధవి.


సారధి నవ్వి ''నా భుజంమీద పడిన మీ చెయ్యి వణుకుతుంటేనే అర్థమైంది. మీకు పూర్తిగా కొత్తని! మిమ్మల్ని భద్రంగా ఇంటికి చేర్చే పూచీ నాది. బాగా దగ్గరగా వీపుకి ఆనుకుని కూర్చోండి. భుజం గట్టిగా పట్టుకోండి!'' అన్నాడు.

మాధవి అతను చెప్పినట్టు సర్దుకుంది.

స్కూటరు నెమ్మదిగా ముందుకి కదిలింది. స్పీడు పెరిగిన కొద్దీ మాధవి చెయ్యి అతని భుజంమీద బిగుసుకుంటోంది. ఆమె మరింతగా అతని వీపుకి అంటుకుపోతోంది. ఆమె ఎత్తయిన వక్షోజాలు అతని శరీరంలో పులకరింతలు కలిగిస్తున్నాయి.

మాధవికి ఇది సరికొత్త అనుభూతి. అనుభవం. ఇరవై ఎనిమిదేళ్ళు దాటినా, నేటికీ ఆమె పురుషస్పర్శ ఎరుగదు. మనుషులకి దూరంగా, ముఖ్యంగా పురుషులకి బహుదూరంగా తన బతుకు తాను గడుపుతోంది. అందుకు, లోకానికి తెలీనవీ, తనకి మాత్రమే తెలిసినవీ ఎన్నో కారణాలు వున్నాయి. సరైన కారణాలు తెలీని కాకిమూకలు సవాలక్ష నీలాపనిందలు వేసేరు, వేస్తున్నారు. రోజుకో రకం పుకారు లేవదీసి, అది కారుచిచ్చులా నల్దిక్కులా వ్యాపించి, ఆమెని కార్నర్ చేస్తుంటే ఆమె నిస్సహాయంగా, సజల నేత్రాలతో, దిక్కులు చూస్తూ నిలబడిపోతున్నది. ఆ నిందలూ, పుకార్లూ నిరాధారమైనవని గొంతు చించుకుని అరవాలని వుంటుందామెకి. కాని గొంతు పెగలడం లేదు. అది వ్యర్థ ప్రయత్నమని ఆమె అంతరాత్మ హెచ్చరించేది. అబద్దాన్ని నిజం చేసి, కారెక్టర్ ఎసాసినేషన్‌కి దిగే చరిత్రహీనుల్ని, పరమ లోఫర్స్‌ని ఎదుర్కోడం సులభం కాదని ఘోషపెట్టేది. అందుకే ఆమె మౌనంగా భరించింది. సాధ్యమైనంతగా ఒంటరిజీవితం అలవాటు చేసుకుంది.

కాని ఎప్పుడో ఒకప్పుడు, మనసు అట్టడుగు పొరల్లో బలవంతాన అణిచిపెట్టుకున్న వాంఛలూ, చంపుకున్న ఆశలూ శరీరాన్ని మనసునీ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆ సంక్షోభంనుంచి గట్టున పడటానికి ఆమె



## ఇబ్బంది

''పని మనిషి రాకపోతే నాకు చాలా ఇబ్బందండీ'' అంది భార్య.

'' అవును. నాక్కూడా అంతే'' ఠక్కున అనేశాడు భర్త.

డివిస్కేఆర్ (తగరపువలస)

చాలా శక్తిని వెచ్చించాల్సొచ్చేది. ఆ శక్తి ఆమెకి 'నా నుదుట విధాత ఇంతే రాశాడు. గత జన్మల్లో నేను చేసుకున్న పుణ్యం ఇంతే!' అనుకోవటం నుంచే దొరికేది.

సారథి చేతిలో స్కూటర్ తూరీగలా దూసుకుపోతోంది.

''సారథీ!'' అన్నది మాధవి పెదవుల్ని అతని చెవి దగ్గరికి చేర్చి. అనుకోకుండా ఆమె పెదవులతని చెవికింద మెడమీద క్షణకాలం స్పర్శించేయి.

సారథి నరాలు జివ్వుమన్నాయి. స్కూటర్ వేగం తగ్గించేడు.

''చెప్పండి!'' అన్నాడు.

''భయంగా వుంది. కొంచెం నెమ్మదిగా పోనివ్వండి, ప్లీజ్!'' అన్నది మాధవి.

సారథి సన్నగా నవ్వేడు. వాచీ చూసుకున్నాడు. రేడియం డయల్ పదకొండూ ఇరవై చూపిస్తోంది.

''రాత్రి చాలా పొద్దుపోయింది. మీరు భయ పడాల్సింది స్కూటర్ స్పీడ్ గురించి కాదు!'' అన్నాడు.

''మరెందుకు భయపడాలి?'' అడిగింది, మాధవి.

''ఒంటరిగా ఓ మగాడి స్కూటర్‌మీద పది కిలోమీటర్లు అర్ధరాత్రి ప్రయాణం చేస్తున్నందుకు!''

''నాకా భయం లేదు సారథీ!''

''నామీద అంత నమ్మకం ఎలా కలిగిందో చెప్పండి మాధవీ!''

''ఆ వివరాలన్నీ చెప్పటానికి ఇప్పుడెలా వీలవుతుంది సారథీ! మీకు వినపడేలా చెప్పడానికి నేను గట్టిగా గొంతు చించుకోవాల్సి వస్తోంది. నాకా ఓపిక లేదు. మరోసారెప్పుడైనా చెబుతాన్లెండి!''

''అది సరేగాని మాధవీ! నాకూ, రజనీకి ఏకాంతం కల్పించాలని ఇలా సెకండ్ షోకి వచ్చేరు. నేను కనిపించకపోతే ఇంటికి ఎలా వచ్చేవారు?''

''నా ఫ్రెండ్ దగ్గరికి వెళ్లేదాన్ని. ఈరోజు నా ప్రోగ్రాం దానికి ముందే చెప్పేను. అవునూ, ఏమిటిలా క్రాస్ ఎగ్జామినేషన్ మొదలెట్టేరు? ఇంకేం మాటలు దొరకడం లేదా మీకు!?''

హఠాత్తుగా స్కూటర్ ముందు వెనకలికి కుదిపేస్తూ ఆగిపోయింది. మాధవి కంగారుగా కిందికి దిగింది.

''ఏమైంది సారథీ?'' అనడిగింది.

''వెనకటైర్ పంక్చరైందనుకుంటాను!'' అంటూ సారథి స్టాండ్ వేసేడు. టైరు నేలకి అంటుకుపోయింది. నిట్టూర్చేడతను. స్టెఫినీ లేదు. ఏం చెయ్యాలా అని అటూఇటూ చూసేడు. ఓ వందగజాల దూరంగా పంజాబ్ హోటలు కళ్ళబడింది. అయిదారు లారీలు కూడా పార్క్ చేసి వున్నాయి.

''రండి మాధవీ! ఆ పంజాబ్ హోటల్ పక్కనో మెకానిక్ ఉండాలి. షాప్ తెరిచుంటే అదృష్టమే!'' అంటూ సారథి స్కూటర్ నడిపించసాగేడు. భుజాల చుట్టూ పైట కప్పుకుని పక్కనే నడవసాగింది మాధవి.

షాప్ తెరిచేవుంది.

''ఏమైంది సార్?'' అన్నాడు పనికుర్రాడు.

చెప్పేడు సారథి.

''అరగంట పైనే పడుతుంది సార్.

వెయిట్ వెయ్యండి!'' అన్నాడు కుర్రాడు.

కాస్త త్వరగా వెయ్యమని చెప్పి ఇద్దరూ హోటల్‌వైపు నడిచేరు. వేడిగా టీ తాగేరు.

''బండి రెడీ అయ్యేదాకా అలా ఆ వంతెనమీద కూర్చుందాం! కాసేపు మాట్లాడుకుంటుంటే టైం పాసవుతుంది'' అన్నాడు సారధి. మాధవి మౌనంగా అనుసరించింది.

సారధి వంతెన గోడమీద అటూఇటూ కాళ్ళేసి కూర్చున్నాడు. ఓ సిగరెట్టు వెలిగించేడు. గట్టిగా రెండు దమ్ములాగి గాలిలోకి వదిలేడు. మాధవి అతనికెదురుగా కూర్చుంది.

ఆశ్వయుజ మాసం. నక్షత్ర ఖచితమైన నీలాకాశం స్వచ్ఛంగా వుంది. పున్నమి—మర్నాడే కావడంతో, చంద్రబింబం దాదాపు సంపూర్ణంగా మెరుస్తోంది. అక్కడక్కడ ఒకటో రెండో తెల్లని మేఘ శకలాలు నెమ్మదిగా ఎక్కడికో అనంతంలోకి సాగిపోతున్నాయి.

సారధి మాధవివైపు చూసేడు. వెన్నెల ఆమె ముఖంమీద పడుతోంది. వెన్నెల్లో ఆమె కళ్ళు తళతళ మెరిసిపోతున్నాయి తారకల్లా. సన్నగా వీస్తున్న చలిగాలికి ముంగురులామె నుదుటిమీద తారట్లాడుతున్నాయి భుజంమీదుగా ముందుకి వేసుకున్న ఆమె జడ సమున్నత వక్షోజాలమధ్య వున్న లోతైన లోయలోంచి, నల్లతాచులా జారి, ఒడిని తాకుతోంది. నడుం చుట్టూ బిగిసిన చీరకీ, బ్లౌజు చివరికీ మధ్యనున్న శరీర భాగం ముడత పడివున్నా, పచ్చని ఛాయతో ఆకర్షణీయంగాకనిపించి, అతన్ని గిలిగింతలు పెడుతోంది.

క్షణంపాటు అతని చూపుల్లో చూపు నిలిపిన మాధవి కళ్ళు బరువెక్కి, రెప్పలు వాల్చుకున్నాయి.

''అబ్బ! చలేస్తోంది సారథీ'' అన్నదామె.




## బాల్య వివాహం

బాల్య వివాహాలు చట్ట విరుద్ధమైనవని అందరికీ తెలుసు! అయినా మనదేశంలో చాలాచోట్ల బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయి. మొన్నీమధ్యనే ఆరేళ్ళ బాలుడు గౌతమ్ కూటియా 7 నెలల పసిపాప గౌరీమల్‌ను శాస్త్రోక్తంగా వివాహం చేసికొన్నాడంటే మీరు నమ్మగలరా? మిడనాపోర్‌లో జరిగిన ఈ వివాహం గురించి సమాచారం అందినా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదట — నలుగురు పిల్లలు వరసగా చనిపోవటంతో పండితుల సలహా మేరకు బిడ్డను కాపాడుకోవడానికే ఈ వివాహాన్ని జరిపామని తల్లిదండ్రులు చెప్పటంతో ప్రభుత్వాధికారులు వారిమీద ఏ చర్యా తీసుకోలేదు — ఏది ఏమయినా — ఇలాంటి బాల్య.వివాహాలు మన సంస్కృతికే సిగ్గుచేటు.

—జూపిటర్

పైటను మరింతగా భుజాలచుట్టూ బిగించుకుంటూ.

అతని చూపులు సూదుల్లా ఆమె శరీరంలోకి, ఎక్కడెక్కడికో దూసుకుపోతున్నట్లు, ఎక్కడెక్కడో స్పర్శిస్తున్నట్లు, నిద్రాణ స్థితిలో వున్న రహస్యమయ స్థానాలను చైతన్యవంతం చేస్తున్నట్లు, జ్వాలలు రగుల్కొలుపుతున్నట్లు అనుభూతి కలుగుతోందామెకి.

ఎన్నడూ లేనిది ఈ పరిస్థితి ఏమిటి తనకి? ఎందుకిలా అవుతోంది తను— అనుకుంది మాధవి.

దూరంగా ఆకాశంలో ఏవో పేరు తెలీని పక్షులు ఎగిరిపోతున్నాయి.

''దసరా వెళ్ళిపోయింది గదా! ఇక చలి విజృంభిస్తుంది! ఋతుధర్మం!'' అన్నాడు సారధి.

రెండు మూడేళ్లుగా మాధవిని చూస్తూనే ఉన్నాడు సారధి. రజనికి దూరపు బంధువు. వరసకి సోదరి. నలుగురు చెల్లెళ్ల పెద్దక్క! కొందరు 'కుటుంబరావు' మాష్టర్ల అదృష్టం ఎలాంటిదోగాని, ఆడపిల్లలే పుడతారు. పూజలూ, మొక్కుబడులూ ఏ దారిన పోతాయో తెలీదు. ఏ దేవుడూ కరుణించి మగబిడ్డనివ్వడు. ఆడపిల్ల పుట్టిందని తల్లీ దండ్రీ ఎంతగా ఈసడించినా, పెంపకమూ తప్పదు. ప్రయోజకత్వం ప్రసాదించకా తప్పదు. బాధ్యత, చెల్లెళ్ళ మాట ఎలా వున్నా మాధవి మాత్రం పట్టుదలగా డిగ్రీ చదివింది. ఫస్టుక్లాస్‌లో పాసయింది. తెలివితేటలతో ఉద్యోగం సంపాదించింది. వ్యక్తిగత జీవితంపట్ల శ్రద్ధ మర్చిపోయి తండ్రి బాధ్యతల్ని నిస్వార్థంగా మోసింది. ఎన్ని ఇబ్బందులు పడినా, చెల్లెళ్ళందరికీ పెళ్ళిళ్ళు చేసింది. 'కన్నకొడుకైనా నీలాగా ఋణం తీర్చుకోలేడు తల్లీ, కొడుకుని కనలేదన్న లోటు కనిపించకుండా చేశావమ్మా!' అని తండ్రి కళ్ళనీళ్ళు పెట్టుకున్నపుడు 'ఊరుకోనాన్నా! ఏం మాటలు!?' అని ఊరుకునేదామె. తల్లీ, తండ్రీ పోయేక ఏకాకి అయిపోయింది. రజని, ఆమె తల్లి అరుంధతిమ్మ తమ ఇంట్లో ఉండమన్నారు. ఆ ఒంటరి స్త్రీకి, ఆ పరిస్థితుల్లో మనుషుల అండ దొరకడం అదృష్టమే. ఆ విధంగా మాధవి, రజని ఇంట్లో చేరింది. పేయింగ్ గెస్ట్‌లా వున్నా, ఆ ఇంటి మనిషిలాగే ప్రవర్తిస్తూ వచ్చింది. మాధవిలాగే రజనికూడా ఉద్యోగం చేస్తోంది. అయినా ఆమెకీ, మాధవికీ చాలా తేడా వుంది. ఇంటి చాకిరీ మూడు వంతులు పైగా తన నెత్తినే వేసుకుని 'ఆశ్రయం' ఇచ్చిన తల్లీకూతుళ్ళకి ఏ కష్టం కలగకుండా వాళ్ళ మనసులు నొచ్చుకోకుండా గడుపుకుంటోంది మూడేళ్ళనుంచి. ఆమె సహనశక్తికీ, ఓపికకీ ఆశ్చర్యపోతుంటాడు సారధి.

రెం మూడేళ్ళుగా తను రజని చుట్టూ తిరగడం మర్చిపోలేకపోతున్నాడు సారధి. కాని ఆశించిన ఫలితం కోసం ఇంకా ఎంతకాలం నిరీక్షించాలో అతనికే అర్థం కావడం లేదు.

''ఏవిటాలోచిస్తున్నారు?'' అడిగింది మాధవి ఇద్దరిమధ్యా నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

''జీవితం గురించి!'' అన్నాడు సారధి.

''మీదేగా? వడ్డించిన విస్తరి. దానికోసం

ఆలోచించేదేముంది సారథీ!'' అన్నదామె.


''నిజమే మాధవీ! వడ్డించిన విస్తరే! నా ఇంట్లో అయితే నా ఇష్టమే చెల్లితే, వెంటనే భోజనానికి ఉప్రకమించేవాణ్ణి. కాని ప్రస్తుతం గెస్ట్‌ని. వడ్డించిన వాళ్ళ అనుమతి కోసం మూడేళ్లుగా నిరీక్షిస్తున్నాను.'' అన్నాడు సారధి బరువుగా. అతని గొంతులో ఏదో నిస్పృహ ధ్వనించింది. ఆ సంగతి పసికట్టింది మాధవి.

అతన్ని ఆ మూడ్ లోంచి బైట పడెయ్యాలన్న ఉద్దేశంతో చిన్నగా నవ్వి, ''నువ్వెక్కిన రైలుబండి ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు' అన్నారు ఆరుద్ర. గమ్యం చేరుకునేందుకు లేటు భరించక తప్పదు. ఎంత ఆలస్యమైనా గమ్యాన్ని చేరుకున్నప్పుడు ఎంతో తృప్తి!'' అన్నది.

''చేరుకునే లోపల మనసులోని ఆశలూ, శరీరంలోని జవసత్వాలూ ఉడిగిపోయి, జీవితమే ముగిసిపోతే?'' అన్నాడు సారధి చాలా ఆవేశంగా.

''గాలివానా వస్తే కథే లేదంటూరు. తాత్కాలికమైన నిరాశలో భవిష్యత్తు అంధకార బంధురం అనుకుంటే ఈ మానవ జీవిత గమనం పూర్తిగా అర్థరహితం అయిపోతుంది

మీరింత చెబుతున్నారా? నన్నే తీసుకోండి! నా గమ్యం ఏమిటి? ఒకప్పుడు నా చెల్లెళ్ళ పెళ్ళిళ్ళ బాధ్యత నెరవేర్చుకోవడం! అది తీరిపోయింది. ఆ తరువాత అమ్మానాన్నా పోయేరు. ఏకాకిగా మిగిలేను. ఉద్యోగం చేస్తున్నాను. జీతం తెచ్చుకుంటున్నాను. ఆకలికొద్దీ తింటున్నాను. తిరుగుతున్నాను. నిజానికి ఇప్పుడు నాకు గమ్యం ఏముందని బతుకుతున్నానంటారు? అంతా శూన్యం! అంతే! చావు రాలేదు గనక, బలవంతంగా చావాల్సిన అవసరం లేదు గనక బతుకుతున్నాను! కాని మీరలా కాదు. మీరు ప్రేమించిన రజని వుంది. ఆమెని తప్ప మరొకర్ని కన్నెత్తి చూడని దృఢత్వం మీలో వుంది. ఆమెతో మీరు పంచుకోబోయే మధురానుభవాల, అనుభూతులపట్ల అపారమైన విశ్వాసం



వుంది. నేడు కాకపోతే రేపైనా మీరూహిం చుకునే స్వర్గం మీ గుండె వాకిట్లో నిలుస్తుంది'' అన్నది మాధవి గంభీరంగా.

''మీకెందుకు లేదు మాధవీ ఆ ఆశ?'' అడిగేడు సారధి.

చివరంటా కాలిన సిగరెట్ పీకను విసిరేసి మరోటి వెలిగించేడు. గుండెనిండా పొగపీల్చి గుప్పున గాలిలోకి వదిలేడు.

''రజని నా గురించి మీకు చెప్పే వుంటుంది. మిగిలింది అరుంధతి పిన్ని చెప్పే వుండాలి!'' అన్నది మాధవి.

సారధి కొన్ని క్షణాలు మౌనంగా వూరుకుని, ''మాధవీ! మనుషుల తత్వాలు చాలా విచిత్రంగా వుంటాయి. కొందర్ని గురించి, ఎందుకో తెలీదుగానీ, మంచో చెడో ఏదో ఒకటి చెపుతూనే వుంటారు. తృప్తి లేకపోతే ప్రచారాలు చేస్తారు. మంచి వెబితే పట్టించుకోనక్కర్లేదు. కాని చెడు చెప్పినపుడు, తొందరపడి నిర్ణయానికి రావటం అవివేకం! నాలో ఆ బలహీనత లేనందుకు ఆనందిస్తూ వుంటాను. కనకనే మీ గురించి నేను విన్నది నాకు నమ్మబుద్ధి పుట్టలేదు. మీ ముఖంలో అలాంటి సూచనలెక్కడా కనిపించలేదు. ఇంతసేపు మీ మాటలు విన్నాక, మీ మనస్సు ఎంత స్వచ్ఛమైందో గ్రహించగలిగేను'' అన్నాడు. ఆమెవైపు రెప్పలార్పకుండా చూస్తూ.

చప్పున ఆమె కళ్ళు నిండేయి. అతని మాటలు, వాటిలో తొంగిచూసే సానుభూతీ ఎన్నో ఏళ్ళ తరువాత బీడుభూమిలాంటి ఆమె హృదయపీఠంమీద అమృతపు జల్లుల్లా కురిసినై. గుండె గొంతుకలో కొట్టుకుంది. దుఃఖార్ణవం చెలియలి కట్ట అధిగమించింది. అశ్రురూపంలో ధారలుగా అందమైన తెల్లని చెక్కిళ్ళమీదుగా ప్రవహించి వక్షాన్ని తడుపుతోంది.

''ఎందుకా కన్నీళ్ళు?'' అడిగేడు సారధి అయోమయంగా.

''ఏమో! నాకే తెలీదు'' అన్నది మాధవి

''దయచేసి తుడుచుకోండి!''

''పరవాలేదులెండి సారధీ! ఎవరో కవి 'తుడుచుకోబోకు కన్నీళ్ళు దొరలునపుడు, వలసినప్పుడు రాల్చగ వలనుపడదు' అంటాడు. కన్నీళ్ళు కార్చడంలో హాయేమిటో నాకు బాగా అనుభవం!''

నాకు మాత్రం తెలీదు! కాని ఒక మాట నిజం. జవాబురాని ఎన్నో ప్రశ్నలకి అదే సమాధానం!''

మెకానిక్ షాపులో పని కుర్రాడు పిలుస్తున్నాడు.

''మాధవీ! స్కూటర్ రెడీ అయినట్లుంది. లేద్దామా?'' అన్నాడు సారధి లేస్తూ. తలవూపి అతని వెనకే నెమ్మదిగా అడుగులు వేసింది.

అయిదు నిముషాల్లో స్కూటర్ నల్లని తారోడ్డుమీద గమ్యానికి పరుగెడుతోంది.

ఇప్పుడు మాధవి హృదయం చాలా తేలికైపోయింది. దూది పింజలా గాలిలో తేలిపోతున్నట్లుంది. తనని గురించి లోకులు చెప్పుకునేవన్నీ పుకార్లని సారధి నమ్ముతున్నాడు. ఇన్నేళ్ళూ రజనిని ఆరాధించే ప్రేమికుడుగా, పరాయివాడిగానే అతన్ని చూసిందామె. కాని ఇప్పుడతను నిజమైన మానవుడు

గా, హృదయజీవిగా, తనకెంతో దగ్గరయ్యాడు.

అందుకే ఆమె ఈసారి అతని నడుంచుట్టూ చెయ్యివేసి, బాగా దగ్గరిగా కూర్చుంది. అతని శరీరంలోకి పెగలుకక్కే వేడి తన గుండెల్లోంచి, నరనరాల్లోనూ విద్యుత్తులా ప్రవహిస్తూ, అరుదైన, తాత్కాలికమైన అనుభూతితో ముంచెత్తుతుంటే పులకరించింది. మధ్యమధ్య బుగ్గల్ని వీపుకి తాకించి, కొన్ని క్షణాలు అలాగే వుండిపోతోంది. హృదయం స్పందిస్తే శరీరం వివశమవుతుందా? మాధవి అంతరాత్మ ఘోషపెడుతోంది లోపల్నుంచి, 'ఈ మాధుర్యం క్షణికమే సుమా' అంటూ.

స్కూటర్ ఆగిన చప్పుడు విని పక్కింట్లోంచి బైటికి వచ్చిందో ముసలావిడ. ద్వారానికి వేలాడుతున్న తాళం కప్పని చూసి తెల్లబోయి నిలబడ్డ మాధవిని పిల్చింది గుమ్మంలోంచి.

''మా రజనీవాళ్ళు ఎక్కడికి వెళ్లేరు బామ్మగారూ?'' అనడిగింది మాధవి.

''ఎవరో ఎమ్మెల్యేగారింట్లో పెళ్ళంటమ్మా. కార్లోవచ్చి తీసుకుపోయేరు తల్లీ కూతుళ్ళిద్దర్నీ. రేపు సాయంత్రం వస్తామని చెప్పమన్నారు. విజయనగరం వెళ్ళారు. డూప్లికేటు నీ దగ్గర ఉందటగా?'' అనడిగింది బామ్మగారు.

తలవూపింది మాధవి.

''చూడు సారధిబాబూ! ఏవీ అనుకోవద్దని చెప్పమన్నదయ్యా రజని!'' అంటూ సారధితో అనేసి లోపలికి వెళ్ళి తలు పేసుకుందావిడ.

హాల్లో సోఫాలో కూలబడుతూ, ''ఇలాంటిదేదో అవుతుందని నేననుకుంటూనే వున్నాను మాధవీ! నేను కాకినాడ నుంచీ వచ్చేసరికి ఆరైంది. ఎక్కడో మారేజ్ డే ఫంక్షన్‌కి ఎటెండవ్వాలని హడావిడి పడుతున్నారు— అమ్మాకూతురూ! బావుండదని కాసిని వేన్నీళ్ళు కాచి ఇచ్చేరు. స్నానం చేసి బట్టలు మార్చుకునే లోగా వాళ్ళు సిద్ధమయ్యారు. కడుపులో ఆకలి ఘోష. నోరు తెరిచి అడిగితే ఇబ్బంది పెట్టినవాణ్ణవుతాను ఫంక్షనుకి వెళ్ళిన మనుషులు ఏవేళకొస్తారో చెప్పలేం! ఆ ఇద్దర్నీ అలా పంపి నేను ఊళ్ళోకి వచ్చేను. రజని కోసం ఇంత దూరం వచ్చేను గదా! ఆమె లేకపోతే నాకు కాలం గడవడం కష్టమే మరి! అందుకే ఇష్టం లేకపోయినా సినిమాహాల్లో దూరాను. మీరు కనిపించకపోతే ఏ లాడ్జిలోనో రూం

## పెళ్ళి తర్వాత



''పెళ్ళయ్యాక ఏం చేద్దామనుకుంటున్నావ్?'' అడిగాడు వాసు.
అందరూ చేసేదే'' సిగ్గుతో మెలికలు తిరిగాడు వాసు.
''సిగ్గుపడింది చాలుగానీ... నా ఉద్దేశం ఉద్యోగమా? వ్యాపారమా? అని'' అన్నాడు వాసు.

పిఎస్కేఆర్ (తగరపువలస)

తీసుకుని వుండేవాణ్ణి!'' అన్నాడు సారధి.

''మీరివ్వాళ ఒస్తున్నారని రజని చెప్పింది ఉదయం ఆఫీసుకి బైల్దేరేముందే! అందుకే ఇంటికి రానని చెప్పేను దానికి. ఇన్‌ఫర్మేషన్ మీకిచ్చిందా?'' అడిగింది మాధవి.

''చెప్పింది'' అన్నాడు సారధి.

''ఇంతకీ మీరు భోంచేసారా హోటల్లో?''

''లేదు జరుగుతున్నది చూసేక కడుపు నిండిపోయింది.''

మాధవి వాల్‌క్లాక్ వైపు చూసింది. పన్నెండుపావు.

''నిరాశలో మునిగినవాళ్ళకి అలాగే వుంటుందిలెండి. అయినా పస్తులుండటం మంచిది కాదు. లైట్‌గా ఏదన్నా టిఫిన్ తింటారా? ఎంతసేపు పది నిముషాల్లో తయారైపోతుంది'' అన్నది.

''మీ ఇష్టం!'' అన్నాడు సారధి. మాధవి తన గదిలోకి వెళ్ళి డ్రెస్ మార్చుకుంది. తరువాత కిచెన్‌లో టిఫిన్ చెయ్యడంలో మునిగిపోయింది.

సారధికి ఒంటరిగా కూచోడం బోరుకొట్టింది. లేచి వెళ్ళి రజని రూంలో వున్న తన బ్రీఫ్‌లోంచి లుంగీ తీసి కట్టుకున్నాడు. షర్టుకూడా మార్చుకుని బాత్‌రూంలోకి వెళ్ళి మొహం కడుక్కొని వచ్చేడు.

ఇంకా మాధవి వంటగదిలోనే వుంది. తనూ అక్కడికే వెళ్ళాడు. గుమ్మంలో నిలబడ్డ సారధిని చూసి చిరునవ్వు నవ్వుతూ

''ఒంటరిగా కూర్చోటం విసుగ్గా వున్నట్లుంది!'' అన్నది మాధవి.

''అవును!'' అంటూ సారధి పీట వాల్చుకుని కూర్చున్నాడో పక్కగా.

''అదేవిటి! డైనింగ్ రూంలో కుర్చీలో దర్జాగా కూర్చోక ఇక్కడ ఇలా...'' అన్నదామె.

''అక్కడా ఒంటరితనమేగా! ఇక్కడ మీరున్నారు!'' అన్నాడు సారధి నవ్వుతూ.

''అన్నట్లు పెన్నీ, రజనీ పార్టీనుంచి పదింటికి వచ్చేరట. వాళ్ళ వెనకే కారొచ్చిందట! వెంటనే వెళ్ళిపోయారని మళ్ళీ పక్కింటి బామ్మగారు పెరట్లోంచి కేకేసి చెప్పేరు!'' అన్నది మాధవి.

''మనుషులే లేనప్పుడు, వాళ్ళ రాకపోకల టైం టేబిల్ నాకెందుకు మాధవీ! ఈ మూడేళ్ళలో ఇలాంటి విచిత్ర సన్నివేశాలు చాలాసార్లు ఎదురయ్యేయి. నేను లెక్కెట్టలేదు. మొదట్లో కాజువల్‌గా తీసుకున్నాను. కాని కాలం గడుస్తున్న కొద్దీ నాలో ఎన్నో అనుమానాలు. కేవలం అనుమానాలతో పెంచుకున్న అనుబంధాలు తెంపుకోవడం సమంజసం కాదని నా భావం!''

''ఈ విషయంలో మీ గొప్పతనాన్ని నేను గ్రహించేను సారధీ! కాని లోకంలో అందరూ మీలాగా ఉండరు. కేవలం అనుమానాలతో కొన్ని జీవితాలను పాతాళానికి తొక్కేసేవాళ్ళుంటారు. మానసికంగా వాళ్ళని చిత్రహింసలు పెట్టేవాళ్ళున్నారు. ఆ నిస్సహాయుల ప్రశాంత జీవనానికి దారులన్నీ మూసేసేవాళ్ళున్నారు!''

''నాకు తెలుసు మాధవీ! లోకంలో ఇలాంటి వాళ్ళే ఎక్కువ! నేనలా లేకపోవడం నా గొప్పతనం కాదు! నా స్వభావం అంతే! బహుశా ఒకరకంగా అది నా బలహీనత

కూడా కావచ్చేమో!''

''దేనికి అలా అనుకుంటారు?''

''అనుకోక తప్పడం లేదు. కారణాలు ఎన్నో వున్నాయి. అవన్నీ చెప్పి మీకు బోరు కొట్టించను. రజని, నేనూ కాలేజీలో కలిసి చదువుకున్నాం. మీలాగే మాకూ దూరపు చుట్టరికం. మా స్నేహం క్రమంగా బలపడి పోయింది. ఒక్కరోజు కనిపించకపోయినా ఏదో పోగొట్టుకున్న ఫీలింగ్. ప్రేమ అంటే ఇదేనేమో! ప్రి—మారిటల్ రిలేషన్స్ పనికి రావన్న భావం నాలో బలంగా వుండేది— అప్పట్లో. కాని ఓరోజు... ఆ దురదృష్టకర సంఘటన మా మధ్య జరిగిపోయింది. నేను చాలా బాధపడ్డాను. కాని, రజని చాలా తేలిగ్గా కొట్టిపారేసింది. నేడోరేపో పెళ్ళి చేసుకునేవాళ్ళమే గదా అనేది. నిజానికి ఆరోజు జరిగిన పొరబాటులో నా ప్రమేయం కన్నా రజని పాత్ర చాలావుంది. నన్ను ఎన్నోవిధాల శారీరకంగా మానసికంగా రెచ్చగొట్టింది''

క్షణకాలం చెప్పడం ఆపేదు సారధి.

మాధవి ఉప్మా ప్లేటు అతని ముందుంచింది. మరో పీట వాల్చుకుని అతనికి ఎదురుగా కూర్చుంది.


''అనుకోకుండా వచ్చిన అర్ధరాత్రి అతిథికి, ఆతిథ్యం ఇవ్వడంలో గొప్ప మధురమైన అనుభూతి దొరుకుతుంది సారధీ!'' అన్నదామె.

సారధి ఆమె ముఖంలోకి చూసేడొకసారి.

ఆమె ముఖం వెలిగిపోతోంది ఆనందంతో. అతనికి ముచ్చటేసింది అలా చూస్తూ వుండిపోయేడు కొద్దిసేపు. మాధవి ఆ చూపులు భరించలేక తలొంచుకుంది.

''చెబుతూ చెబుతూ ఆగిపోయేరు'' అన్నది.

''ఎవరి పొరపాటన్నా కానివ్వండి, రజనీ నేనూ ఒకటయ్యాం. ఆ బంధాన్ని శాశ్వతం చేసుకోవాలనుకున్నాను. అదే సమయంలో



## పాపం... యాదవ్

ఈ మధ్య ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యాదవ్, మేనకాగాంధీ ఆఫీసుకు వస్తానన్న దానికంటే కాస్త ఆలస్యంగా వచ్చేటప్పటికి ఆమెకు ఎక్కడలేని కోపం వచ్చేసి, సోఫాలోకాక తన ఎదురుగా కుర్చీలో కూర్చోపెట్టడమేగాక సెక్రటరీ టీ తెప్పిస్తానంటే ఆయన తాగరువద్దని ఆజ్ఞాపించిందట! వారు మాట్లాడుతున్న సమయంలో యాదవ్‌కు ఫోన్ వచ్చిందని సెక్రటరీ చెప్తే 'నోకాల్స్' అని మేనక అంటున్నా ఆయన మాత్రం వేగంగా ఫోన్ అందుకొని 'కాస్త ఆలస్యం అయింది! వచ్చేస్తున్నా'నని చెప్పారు. 'మీరు ప్రతిదానికీ లేటేనా?' అని మళ్ళీ మేనక వ్యంగ్యంగా అనటంతో యాదవ్‌గారు చిన్నబోయారట!

—జూపిటర్

రజనీకీవూళ్ళో ఉద్యోగం వచ్చింది. మకాం మార్చేశారు. ఆనాటినుంచి నేను రజని కోసం నెలకి రెండుసార్లు తిరుగుతూనే వున్నాను. కాని ఆమె ఎప్పటికప్పుడూ వాయిదా వేసుకొస్తోంది. ఇష్టం లేదా అంటే తేల్చి చెప్పదు! అవునని చెప్పదు! నేను మాత్రం త్రిశంకుస్వర్గంలో పడేదుస్తున్నాను" అన్నాడు సారధి.

మాధవి మౌనంగా వుండిపోయింది.

"మాట్లాడకుండా వుండిపోయేరేం? ఇంత నిగ్రహంలేని పశువేమిటి వీడనుకుంటున్నారా?" అన్నాడు సారధి నొచ్చుకుంటూ.

"ఛఛ! ఏం మాటలు సారధీ! అంత అవివేకిని కాదు నేను. మనస్సుని శరీరోద్రేకం జయించినపుడు మనిషి ఏమవుతాడో, ఎలా ప్రవర్తిస్తాడో నాకు తెలుసు. అక్కడ నైతిక విలువలూ, ధర్మాలూ, కట్టుబాట్లూ చాలా అర్ధరహితమైపోతాయి. రజనితో శారీరక సంబంధం మీ పొరపాటన్న భావంతోనే, వైవాహిక బంధంతో శాశ్వతం చేసుకోవాలని తపిస్తున్నారు మీరు. మీ నిజాయితీని శంకించే ప్రశ్నేముంది?" అని ఆగి ఎందుకో గలగల నవ్వింది, మాధవి.

"మీ నవ్వుని ఎలా అర్ధం చేసుకోమంటారు?" అనడిగేడు సారధి అయోమయంగా.

"ప్రతిదానికీ అర్ధం వెతక్కండి! నా నవ్వుకి కారణం వేరు! నేను కొత్తగా ఉద్యోగంలో చేరిన నాటి సంఘటన గుర్తొచ్చింది. ఆరేళ్ళనాటి మాట! మా ఆఫీసరొకాయన ఉండేవాడు. నడివయస్సు దాటింది. నా కుటుంబ పరిస్థితులు, నా బాధ్యతలు ఇవన్నీ తెలుసుకుని ఎంతో సానుభూతి చూపించేవాడు. పెద్దవాడు గదా అని కాస్త చనువుగానే వుండేదాన్ని. ఆయన నన్నేరకంగా ఊహించాడో నాకు తెలీదు. ఓసారి ఏదో ఫంక్షనుందని ఇంటికి పిలిచేడు. నిజమేననుకుని వెళ్ళేను. లంకంత కొంపలో ఆయనగారొక్కడే వున్నాడు. ఎవరూ లేరేమిటంటే 'ఉండరు కాబట్టే ఫంక్షన్ మిషతో పిలిచేను' అన్నాడు. ఆ తరువాత చాలా బలవంతపెట్టేడు. ఎన్నో ఆశలు పెట్టేడు. నాకో చిన్నిల్లు ఇస్తానన్నాడు. ఏవేవో చాలా చెప్పేడు. వాటిలో సాధ్యాసాధ్యాలు ఆయన ఆలోచించలేదు. ఆయన ఆలోచనల్లా నా శరీరం! ఆ వ్యామోహం అలాంటిది. పెళ్ళయి, ఎదిగిన పిల్లలున్న ఆయనే అంతలా ప్రవర్తించినప్పుడు, వయస్సులో వున్న పెళ్ళిగాని వాళ్ళెలా ప్రవర్తిస్తారు చెప్పండి! అఫ్‌కోర్స్, బతిమాలి లాభం లేదని బెదిరించి బైటపడ్డాననుకోండి! నేను సంఘంలో చెడిపోయిన మనిషిగా ప్రసిద్ధి పొందటానికదే ప్రారంభం!" అన్నది మాధవి.

"కక్ష తీర్చుకున్నాడు!" అన్నాడు సారధి

"అవును. అదే నా జీవితాన్ని ఒంటరితనంతో నింపింది. నా ఉద్యోగాన్ని, నా రూపాన్ని మెచ్చి పెళ్ళికి సిద్ధపడ్డవాళ్ళంతా నా 'చరిత్ర' అసహ్యించుకుని వెళ్ళిపోయేరు. చరిత్రకెక్కే ఏ ఘనకార్యాలు చెయ్యని ఒక మామూలు మనిషికి ఇంత కీర్తి రావడం కూడా ఒక చరిత్రే!" అన్నది మాధవి మామూలుగా. ఎంత మామూలుగా అన్నా,

ఆమె గొంతులో గాద్గద్యం, విశాలమైన కళ్ళలో నిండుగా నీళ్ళు ఆమె అంతర్వేదన దాచలేకపోతున్నాయి.

సారథికి ఆమె కన్నీరు చూస్తుంటే హృదయం కరిగిపోతోంది. అందరూ నిందిస్తున్న తన ప్రవర్తన స్వచ్ఛమైనదని అన్నప్పుడామె—మొదటిసారి కన్నీరు పెట్టింది. తన ఒంటరి బతుక్కి కారణాలు తల్చుకుని రెండోసారి. ఇలాంటి దయనీయమైన స్త్రీ జీవితాలు ఎన్నో రచనాడు?

ఇద్దరూ టిఫిన్ చెయ్యటం ముగించి లేచారు.

''మీరు హాల్లో కూర్చోండి. హార్లిక్స్ కలిపి తెస్తాను! మీ కిష్టమేనా! లేదంటే ఏం కావాలో చెప్పండి'' అన్నది మాధవి.

''మాధవీ! మీరు మరోలా అనుకోకపోతే ఒక్కమాట చెప్పాలని వుంది. మీతో గడిపిన ఈ కాసేపట్లో మిమ్మల్ని చాలా అర్థం చేసుకున్నాను!'' అన్నాడు సారథి.

''చెప్పండి!'' అన్నదామె లోపల కంగారు పడుతూనే.


''మీదొక విలక్షణమైన మనస్తత్వం. మీరు పైకి కనిపించడం ఒక ఎత్తు. మీ హృదయం ఒక ఎత్తు. ఒక్కోసారి మీ గాంభీర్యం భయపెడుతుంది. ఒక్కోసారి...''

''చాలు సార్! హఠాత్తుగా భట్రాజులా మారిపోయేరు. మిల్లిగరిటె ఉప్మా, అందులో సగం హార్లిక్స్ ఇస్తుంటేనే ఇలా పొగుడుతున్నారు. ఇక విందుభోజనం పెడితే వంటకానికో కావ్యం రాసేలా వున్నారు. మీరు పదండి! వెనకాల హార్లిక్స్ పట్టుకొస్తాను'' అన్నదామె స్టౌమీద పాలగిన్నె పెడుతూ.

సారథి నిట్టూరుస్తూ హాల్లోకి వెళ్ళిపోయేడు.

మాధవి, గిన్నెలోంచి వస్తున్న ఆవిరి పొగలవైపు చూడసాగింది. వశం తప్పుతున్న మనసు ఇష్టం వచ్చినట్లు పరిగెడుతోంది.

ఏవిటిది? తనిలా అయిపోతున్నదేమిటి? అర్హతలేదని నిర్ధారించుకుని ఏనాడో



పాతిపెట్టిన కోరికలు, ఆశలు ఒక్కసారిగా అంతరంగపు అట్టడుగు పొరల్ని చీల్చుకుని, బైటపడి ఇలా విశృంఖలంగా పురివిప్పి నాట్యం చేస్తున్నాయెందుకు? కారణం సారథేనా! అతను కొత్తవాడు కాదే!? మూడేళ్లనుండి కనిపిస్తూనే వున్నాడు. రజనిపట్ల అచంచలమైన అతని ప్రేమ తనని కదిలించడం నిజమే! అతనిలా ప్రేమించగలిగే మనిషి తనకి లభిస్తే బాగుండునని తలచిందీ నిజమే! ఎవ్వరూ లభించకపోగా, సారథి పదేపదే తలపుల్లో మెదిలి కలవరపెట్టిన మాటకూడా నిజం! ఎన్నడూ లేనిదీవేళ అతని సాన్నిహిత్యం, మాటలు, తొంగిచూసిన సానుభూతీ, తన గుండె తలుపులు తెరవడమేమిటి? శరీరం ప్రకంపనాల ప్రభంజనంలో పడి ఎటుకొట్టుకుపోతోంది? నిలువెల్లా ఉష్ణరక్త కాసారాలు ప్రవహించినట్లు ఈ జ్వాలలేమిటి?

గిన్నెలో పాలు పొంగిపోతున్నాయి. చటుక్కున గిన్నె దించేసింది. స్టౌ ఆఫ్ చేసింది. రెండు కప్పుల్లో హార్లిక్స్ కలిపి హాల్లోకి తెచ్చింది. సారథికో కప్పు అందించింది. ఎదురుగా కుర్చీలో కూర్చుంది.

హార్లిక్స్ చప్పరిస్తూ, "మాధవీ! రజనికి నేవక్కర్లేదు!" అన్నాడు సారథి ఉన్నట్టుండి

ఉలిక్కిపడింది. కప్పులోని ద్రవం ఆమె ఒళ్ళో తొణికింది.

"అయ్యో! చీర తడిసిపోయింది!" అంటూ మాధవి లేవబోయింది.

"మీరు కూర్చోండి! కాసిని నీళ్ళు తెస్తాను. తుడిస్తే చాలు!" అంటూ సారథి కప్పుని టీపాయ్ మీదుంచి కిచెన్‌లోకి వెళ్ళేడు. గ్లాసులో నీళ్ళు తెచ్చేడు. గ్లాసు అందుకోబోయింది.

"ఉండండి" అంటూ సారథి, హార్లిక్స్ పడిన చోట నీళ్ళు చల్లి తుడుస్తున్నాడు. మాధవి ఎంత ఆటంక పెడుతున్నా అతను విన్లేదు. అతని చెయ్యి ఆమె తొడలకి తగులుతోంది. ఆ స్పర్శకి ఆమె ఒళ్ళు ఒణికిపోతోంది. అతని చెయ్యి కూడా కంపిస్తూనే ఉంది.

మాధవి శరీరంలో విద్యుత్తరంగ ప్రవాహం. సిగ్గుతో కుంచించుకుపోతోందామె. తుడవటానికి ముందుకి వంగినపుడు అతని ఊపిరి వెచ్చగా తగుల్తోంది— ఆమె గుండెలకి

"చాలు సారథీ! చీర తడిసిపోతోంది!" అన్నది.

"అందమైన ఆడవాళ్ళు తడిసిన చీరలో మరీ అందంగా కనిపిస్తారు!" అన్నాడు సారథి.

మాధవి చటుక్కున తలెత్తింది. సారథి సూటిగా ఆమె కళ్ళలోకి చూస్తున్నాడు. ఆమె కళ్ళల్లో ఎన్నో ప్రశ్నలు!

"క్షమించండి! నా ప్రవర్తన కొంచెం అతిగా వుందని నాకు తెలుసు. ఏం చెయ్యమంటారు? కంట్రోల్ తప్పిపోతున్నాను. అందుకు కారణం, బహుశ ప్రస్తుతం నా మానసిక స్థితే అయివుంటుంది. ఇందాకే చెప్పబోయేను. చిన్న డీవియేషన్ వచ్చింది. లెటెట్ బి! రజని నాతో జీవితం పంచుకుందుకు ఇష్టపడ్డం లేదు మాధవీ!" అన్నాడు సోఫాలో కూర్చుంటూ. ఓ సిగరె

ట్టు ముట్టించేడు. గుండెనిండా పొగపీల్చి గుప్పున గాలిలోకి వదిలాడు.

“ఆమె చెప్పకుండా ఎలా నిర్ణయించుకున్నారు?” అని ప్రశ్నించింది మాధవి ఎటో చూస్తూ.

“జరిగిన మూడేళ్ళ సంఘటనలన్నీ క్రోడీకరిస్తే అలాగే అనిపిస్తోంది నాకు. కోరుకున్నవాడు వందలమైళ్ళనించీ తన కోసం వస్తున్నప్పుడు ఇష్టం వున్న ఆడది ప్రవర్తించే తీరు ఇలా వుండదు మాధవీ! ఎలా వుంటుందో నీనుంచి తెలుసుకోవచ్చు. నేనూ మొట్టమొదటిసారి ప్రత్యక్షంగా చూసేను. ఆ మాధుర్యాన్ని అనుభవించి పులకరించేను. ఇంతకాలంగా వస్తున్నాను, నిరాశ నిస్పృహలతో తిరిగి వెళ్ళిపోతున్నాను. ఏనాడూ ఆమె నన్ను తన మనసులో మనిషిగా భావించి ఆహ్వానించలేదు. ఉండిపోతావా అన్లేదు. కనీసం భోంచేస్తావా అని అడిగిన పాపాన పోలేదు. చెప్పండి మాధవీ! నేనేమనుకోమంటారు?” అడిగేడు సారధి.

మాధవి మాట్లాడలేకపోయింది.

“రజనికి, నాకు అర్థమైనంతవరకు ప్రేమ, పెళ్ళి, సంసార జీవితం, సుఖం— వీటన్నింటికన్నా మించిందేదో కావాలి. ఇవన్నీ ఆమె దృష్టిలో విలువ హీనమైనవి, వ్యక్తిగతంగా ఎదిగిపోవాలి. పదిమందిలో పేరు తెచ్చుకోవాలి. సంఘంలో— డబ్బూ, అధికారం హోదా వున్న మనిషిగా చెలామణీ కావాలి. గొప్పవాళ్ళ సరసనుండాలి. అర్హతకి మించిన స్టేటస్ సంపాదించుకోవాలి. ఇదీ ఆమె తపన! ఇందుకోసమే ఆమె పోరాటం! నా సెంటిమెంటు ఆమెకి ట్రాష్‌లా కనిపిస్తోంది. నేనామె చుట్టూ తిరగడం ఆమెలో అహంకారం పెంచుతోందేగాని, ఆకర్షణ కలిగించడం లేదు. పైపెచ్చు నాపట్ల ఎవర్షన్ కలిగించి వుండొచ్చు” అన్నాడు సారధి గంభీరంగా.

మాధవి కన్నార్పకుండా అతని ముఖంలోకి చూస్తోంది. అతనికి రజనిమీద కలిగిన అభిప్రాయాలు వింటూంటే అతని అవగాహనకి ఆశ్చర్యపోతోంది.

“పొరపాటునో, గ్రహపాటునో, లేకపోతే క్షణికోద్రేకంలోనో శారీరకంగా తృప్తిపడ్డ స్త్రీ పురుషులు, ఆ అనుభవాన్నొక సాధారణ విషయంగా, గదిలోంచి బైటపడగానే మరిచిపోతే.. నిద్రపోవడం, భోంచెయ్యడం లాంటిదే అనుకుంటే, ఈ దేశంలో యుగయుగాలుగా అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ



### కష్టం

“ఆడవాళ్ళ మనసు అర్థం చేసుకోవడానికి నేనుచేసిన రీసెర్చ్ ఫలితానికి పాతిక సంవత్సరాలు పట్టింది” గొప్పగా చెప్పాడు ప్రొఫెసర్ రాణా.

వెంటనే జూనియర్ అడిగాడు “అయితే ఆడవారి మనసు ఎలాంటిది సార్”

“అర్థంకానిది” కూల్‌గా చెప్పాడు రాణా

—ఈమని శ్రీనివాస్ (వినుకొండ)

వస్తున్న వివాహ వ్యవస్థకి స్థానమే వుండేది కాదు. లీవిట్! నావి కొంచెం పాత కాలం నాటి భావాలేమో లెండి! మీకు నచ్చకపోతే నవ్వుకుని మర్చిపొండి!'' అన్నాడు.

మాధవి నవ్వలేదు. అతనివైపు ఆరాధనగా చూడసాగింది. సారథి వాచీ చూసుకున్నాడు. రాత్రి రెండు గంటలు దాటుతోంది.

''విపరీతమైన ప్రేమలో మార్పు రావడం జరిగితే విపరీతమైన ద్వేషంగా మారుతుందని చదివేను ఎక్కడో! అందరికీ ఇది సత్యం అవుతుందో లేదో నేను చెప్పలేను. నేను మాత్రం నమ్ముతాను. ఎందుకంటే రజని నిర్లక్ష్యం, తిరస్కారం నన్నా స్థితికి తీసుకొచ్చేయి'' అన్నాడు.

అవమాన భారంతో అతని ముఖం కందగడ్డలా తయారైంది. అతను సోఫాలోంచి లేచేడు.

''మాధవీ! నా మనస్సు మరోవైపు లగ్నం కావడం నన్ను ఓ రకంగా గుడ్డివాణ్ణి చేసింది. ప్రేమాభిమానాలు, స్నేహశీలం మూర్తీభవించిన ఓ దేవతని గుర్తించలేకపోయేను. ఎదురుగావున్న అమృత సరస్సుని వదిలేసి, ఎండమావుల వెంట పరిగెత్తి భంగపడ్డాను. దురదృష్టం వెనక పరుగులు తీసే మనిషి బతుకిలాగే వుంటుంది. వాణ్ణి ఎవరూ రక్షించలేరు! పొద్దుపోయింది, ఇకవెళ్ళి పడుకోండి'' అన్నాడు.

మాధవి లేచింది. తడబడే అడుగులతో తన గదిలోకి వెళ్ళింది. ఆమె గది తలుపులు మూసుకోగానే సారథి మళ్ళీ సోఫాలో కూర్చున్నాడు. వివరంటూ కాలిన సిగరెట్ పీకని మూలకి విసిరేసి మరోటి వెలిగించేడు. పొగపీలుస్తూ ఆలోచనల్లో లీనమై పోయేడు.

తడిసిన చీర మార్చుకుని సన్నని నెగ్లిజీ వేసుకుని గదిలో కిటికీ వారగా నిలబడి బైట వెన్నెట్లోకి చూస్తోంది.

తనకెప్పుడో తెలుసు. సారథి, రజనిని దక్కించుకోలేడని. ఆమె అతనితో చదువుకున్నప్పటి స్త్రీ కాదు. సరికొత్త జీవిత విధానానికి అలవాటు పడింది. ఇప్పుడు ఆమె ఏర్పరచుకునే సంబంధాలు కేవలం తన ఇమేజ్ ని పెంచేవే అయివుండాలి. అందుకు వుపయోగపడనివాటినామె తెంచుకుంటుంది. పూర్తిగా తన పొరపాటు కాకపోయినా, ఒక్కటంటే ఒక్కరోజు ఆమెతో ఏర్పడ్డ శారీరక బంధం మర్చిపోలేక, తన జీవితాన్నే ఆమెకర్పించుకోవాలని మూడు సంవత్సరాల యౌవనాన్ని వ్యర్థం చేసుకోగలిగిన హృదయజీవి సారథి. కాని రజనికి మాత్రం అలాంటి సంబంధాలు స్టేటస్ పెంచటానికి సోపానాలవుతున్నాయని పాపం అతనికెలా తెలుస్తుంది? తిరస్కారం, నిర్లక్ష్యం అనే అనుకుంటున్నాడు. కాని అతనంటే అతనే, తన నిజస్వరూపం తెలుసుకోకముందే తెగతెంపులు చేసుకుపోయేందుకామె అలా ప్రవర్తిస్తోందని గ్రహించలేకపోతున్నాడు.

మాధవి నిట్టూర్చింది. అంతలోనే ఆమె ఒక్కసారి ఉలిక్కిపడింది. కళ్ళెదుట ఉన్న అమృతసరస్సుని గుర్తించలేని అంధుడయ్యాడా! ప్రేమాభిమానాలు, స్నేహశీలం మూర్తీభవించిన దేవతని గుర్తించలేకపోయాడా! ఆ రెండూ తనేనా! అతని హృదయంలో తనకంతటి గౌరవప్రదమైన స్థానం వుందా? హఠాత్తుగా, మాధవికి అతని స్పర్శ గుర్తొచ్చింది. ఒళ్ళుజలదరించింది. బలిష్ఠమైన సారథి శరీరంఆమె కళ్ళముందు నిలబడి కవ్విస్తున్న

ట్లయింది.

ఇన్నేళ్ళూ కళంకంలేని కన్యగా తననితాను కాపాడుకుంటూ వచ్చింది. సమాజం ఎన్నో కళంకాలు ఆపాదించి తృప్తిపడింది. కాని తన ఆత్మతృప్తితో సమాజానికి పన్లేదు. కాని ఇప్పుడు ఇన్నేళ్ళకి సారధి సాన్నిహిత్యం శరీర తృప్తిపొందమని ప్రేరేపిస్తోంది. అతని భావం ఏమిటో అతని చర్యవల్ల అర్థమైపోయింది. అతనికి తనపట్ల ఉన్నతమైన అభిప్రాయమే కాదు, తనమీద వాంఛకూడా వుందని గ్రహించింది తను. ఈనాటివరకూ ఎరగని సుఖాన్ని తనివితీరా...

కాని, పరిణామం ఎలా వుంటుంది? తన బతుకేమవుతుంది? శాశ్వతంగా అతనితో ముడిపడుతుందా!? లేక... రజనితో అతని అనుభవంలాగే విలువహీనంగా మిగుల్తుందా? ఏమైనాసరే... ఆ అనుభవం తనకి కావాలి. ఏ తప్పూ చెయ్యకుండానే, ఎన్నో నిందలు మోసిందిన్నాళ్ళూ. ఇప్పుడు కోరుకుంటున్న సారధికి, కోరికతో దహించుకుపోయే శరీరాన్ని అర్పించుకుంటే, కొత్తగా వచ్చే కళంకం అంటూ ఏం లేదు. యుగయుగాల నిరీక్షణ ఫలిస్తుంది. అపూర్వమైన అనుభవం దక్కుతుంది. జీవితమంతటికీ ఈ ఒక్కనాటి తృప్తిచాలు' ఆ తరువాత తనేమైనా బాధలేదు.

మాధవి తడబడే అడుగులతో ద్వారంవైపు నడిచింది. వణికే చేతుల్తో తలుపులు తెరిచింది.

నిర్ఘాంతపోయింది. ఎదురుగా సారధి! కొన్ని క్షణాలపాటు ఒకరి ముఖంలోకి ఒకరు, ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూస్తూ మనసులతో మాట్లాడుతూ, చూపులతో ఒకరి శరీరాలను ఒకరు ఆపాదమస్తకం స్పర్శిస్తూ! ఎవరు ముందుగా బాహువులు చాపి మరొకర్ని ఆహ్వానించేరో తెలీకుండా పరస్పర ప్రగాఢ ఆలింగనంలో!

మర్యాదలు, మన్ననలు లేవు; లోకం ప్రసక్తి లేదు. కాలంతో పనిలేదు. అగ్నిపర్వత గర్భం చీల్చుకుని పెల్లుబికే లావాలా మహోధృతమైన వాంఛ! దిక్కుంభికుంభాలు ఢీకొంటున్నాయి. కులపర్వతాలు ఫెటిల్లున పేలుతున్నాయి. సప్త సముద్రాలు భయంకర కల్లోలంతో గగనానికి ఎగిసిపడుతున్నాయి.

## పిల్లల సంజీవిని



పెరిగే పిల్లలకు సమతుల ఆహారం తప్పనిసరి అంధత్వ నివారణలో ఏ విటమిన్ ప్రాముఖ్యత గూర్చి మనకు తెలుసు. పిల్లలకు ప్రతినాలుగు నుండి ఆరు మాసాలకు ఒకసారి అధిక మోతాదులలో ఏ విటమిన్ ఇవ్వడం వల్ల వారిని ప్రాణాంతకమైన అంటువ్యాధుల నుండి రక్షించవచ్చని అమెరికాకు చెందిన డా. ఆల్ఫ్రేడ్ సోమర్ తెలిపారు. ఏ విటమిన్ అదనంగా ఇవ్వడం వల్ల పిల్లలు పొడుగు ఎదగటం, మరింత బరువెక్కడం, రక్తహీనత తగ్గడం, పొంగువల్ల సంభవించే మరణాలను తగ్గించవచ్చని ఈయన తెలిపారు.

—సమ్మెట గోవర్ధన్

ప్రళయ ఝుంఝూ ప్రభంజనంలా, ఉఛ్వాసని శ్వాసాల హోరు... ఆ గదినిండా.

ప్రళయం సద్దుమణిగింది.

సారధి కౌగిట్లో మాధవి ఒదిగిపోయి, నగ్నంగా, తృప్తిగా సమస్త విశ్వాన్ని జయించి నంత ఆనందంగా.

వేయివేయి జన్మల అన్వేషణ ఫలించి, అనంత నిధి నిక్షేపాలు పొందినంత. గర్వంగా సారధి, మాధవి చుట్టూ చేతులు బిగించి, ఆమె నగ్న వక్షోజాలను బలంగా తన గుండెలకి హత్తుకుంటూ.

''సారధీ!''

''ఊ!''

''ఈ జీవితానికీ అనుభవం చాలు!''

''ఇంత అల్ప సంతోషివా మాధవీ?''

''ఏ సుఖానికీ నోచని నిర్భాగ్యజీవికి ఈ భాగ్యంకన్నా మించిందేముంది సారధీ! థాంక్యూ వెరీమచ్!''

సారధి ఆమె పెదవుల్ని చుంబించేడు.

''చెడిపోయినదాన్నని అందరితోపాటు నువ్వుకూడా అనుకున్నా నేను బాధపడను. రేపు నీ దారిన నువ్వు వదిలేసి వెళ్ళినా నేను విచారించను. నా మనసులో ఏళ్ళ తరబడి ఆరాధిస్తున్న నామీద మనసుపడిన మగాడికి నన్ను నేను అర్పించుకున్నానని తృప్తిగా బతుకుతాను''

''నీ మాటల వెనకనుంచి దూసుకొస్తున్న ప్రశ్నలకి సమాధానం చెప్పే సమయం ఇది కాదు మాధవీ! రాత్రి ఇంకా మిగిలేవుంది. వృధాచెయ్యడం నాకిష్టం లేదు'' అంటూ సారధి ఆమెని తన గుండెలమీంచి పక్కకిచేర్చి, ఆమెపైకి చేరేడు.

''నీ ఇష్టం! ఈ శరీరం నీది'' అంటూ మాధవి అతని నడుం చుట్టూ చేతులు బిగించి గట్టిగా తనవైపుకి, తన లోపలికి లాక్కుంది.మరోసారి కాలం స్తంభించింది.

రిజిస్ట్రార్ ఆఫీసులోంచి పూలదండల తో దంపతులు బైటికి వచ్చేరు. కెమెరాలు క్లిక్‌మన్నాయి.

''మధూ! మీ ఆఫీస్ స్టాఫంతా ఎదురు చూస్తున్నారు. చూసేవా?'' అన్నాడు సారధి.

తల వూపిందామె సిగ్గులమొగ్గ అవుతూ.

''నేనెవరికీ చెప్పలేదు సారధీ!'' అన్నది మాధవి.

''నేను చెప్పేను. వాళ్ళ నోరు మూయించొద్దూ! సరేగాని మధూ! నువ్వడగని ప్రశ్నలకి సమాధానం చెప్పానుగదూ! నీ బెంగ తీరిపోయిందనుకుంటాను! ఇక మన జీవితాలు స్వర్గం చేసే పూచీ నీది!'' అన్నాడు సారధి.

''నా ఒక్కదానిమీదే బాధ్యత పెట్టేసి తప్పుకుందామనుకోకు. ఇద్దరం పార్ట్‌నర్స్ అని మరచిపోకు సారధీ!'' అన్నదామె అతని వేలివేళ్ళలో తన వేలివేళ్ళు చేర్చి గట్టిగా నొక్కుతూ.

సారధి పులకరించేడు. ఆమె పరవశించింది. ఇద్దరూ ముందుకి నడిచేరు. సరికొత్త ప్రపంచానికి, సౌఖ్యావహమైన భవిష్యత్తువైపుకి.

*

* *